"నిర్మల నిజకథా నిమిష కల్లోలినీ
క్షాళితాఖిల జగత్కల్మషుండు..."

# ★ దాసుగారి కీర్తికాంత ★

కాలజ్ఞానం సుబ్బారావు

ఏ గోడమీద చూచినా ఓ పోస్టరు: శ్రీయుత సర్దార్ గోవిందదాసుగారు సభాధ్యక్షత వహించి ఉపన్యసిస్తారని. ఎక్కడా అంటే ఏటి యిసుకలో అన్నారెవరో! ఇంతలో ఓ పెద్ద గుంపు రానేవచ్చింది ఆ వీధంట. ఒకాయన లావుగా, నల్లగా వున్నాడు. బాకా పట్టుకొని గట్టిగా సభగురించే గామోసు బర్రగొంతుతో అరుస్తున్నాడు. ఆనాడేనట! ప్రజలందరూ విచ్చేయ ప్రార్థనట! దాంతో పోలా!– దేశనాయకులకి అందరికీ జేజేలు కొట్టారు. కీర్తిశేషులైనవారికి కూడా జేజేలు - భారతాంబకి జేజేలు! అవి తప్ప ఇంకేం వినపళ్ళా. ఆ గుంపంతా వెతికినా ఓ శల్యావశిష్టు దగుపళ్ళా. అందరూ బాగానే వున్నారు పుష్టిగా. ఖాదీ కుళ్ళాయీల ధరించారు. బాగా తింటారు గామోసు గట్టిగానే అరిచారు- వెళ్ళిపోయ్యారు! ఆవీధి మలుపులోనే ఓ పాడుపడ్డ ఇంటి అరుగు మీద ఓ అస్థిపంజరం కూర్చొనివుంది. అది ఈ గుంపుని చూచి లేచి చెవులు నిక్కపొడుచుకొని వింది. తీరా అంతావిని ఓ నిట్టూర్పు విడిచింది. తరువాత తనలోనే గొణుగుకొంది: "ఈ కాలంలో అన్నదానం చేసే దాతలే కనుపించరా!" అని. కదలిపోయింది ఆపైని సత్తువలోపించే కాళ్ళతో నడుస్తూనే. ఇక ఎన్నాళ్ళో బ్రతికేట్టులా! మెతుకులుమింగి చానాళ్ళయింటి కడుపునిండా... కాలం కలకాలం ఒకటిగా ఉండదంటారే! కాని ఆ అస్థిపంజరానికి మాత్రం ఎప్పుడూ ఒక్కటిగానే వుంది.

శ్రీయుత గోవిందదాసుగారు మధ్యాహ్నానికి బాగా నిద్రపోయి లేచారు. సాయంత్రానికి తయారు కావాలి సభలో పాల్గొనేందుకు. ఫలహారం పుచ్చుకొని గుమస్తాని పిలిచారు. అతను పరుగెత్తుకొనివచ్చి చేతులు ముడుచుకుని నుంచున్నాడు. సర్దార్‌గారు (స్వాతంత్ర్యం వచ్చాక వారికి వచ్చిన బిరుదం!) పొగాకు మండీ లెక్కల్ని తెమ్మన్నారు. గుమస్తా తెచ్చాడు. చూచి ఓ పైసా తక్కువగా వుంటే గుమస్తా పీడ వదిలించారు. వాడు వెళ్ళాక లేచి మీసాలని దువ్వుకున్నారు. ఖాదీ దుస్తులు ధరించారు. వేసికొన్న తాంబూల శేషం ఉమ్మివేయడానికి పోయి కిటికీలోనుండి - క్రింద అడుక్కుంటుండే ఓ ముష్టివానిపైన వర్షించారు. వాడు తలెత్తి పైకి చూస్తే ఉరిమారు. "ఫో!ఫో! వేళాలే, పాళాలే" అంటూ కసిరారు. వెనక్కివస్తూ "పాడు పీనుగలు. చావనైనా చావరు. ముష్టిబ్రతుకు బ్రతక్కుంటే ఏం? కూలి చేసికోరాదూ!" అంటూ జాలి ఫీలయ్యారు. ఇంకా రెండు గంటల వ్యవధి వుంది సభ ప్రారంభం కావడానికి. అంతలో మండీకి వెళ్ళి వస్తామని బయల్దేరారు.

గోవిందదాసుగారు ఎక్కువ చదువుకోకపోయినా దేశాభిమానం ఎక్కువ. కాబట్టే పొగాకు వ్యాపారం చేయడంలో తీరుబడి లేకుండినా, త్వరలో స్వతంత్రం సిద్ధిస్తుంది అని అందరూ అనుకుంటుండగా, కాంగ్రెసు సంస్థలో చేరారు. స్వతంత్రం వచ్చింది. వారికోర్కె నెరవేరింది. వారికి దేశభక్తి ఎక్కువయింది. ఖాదీ తప్ప ఇతర వస్త్రాలేమీ ఆయనకి గిట్టవు. మండీకి తరచు వెళ్ళడానికి అవకాశం చిక్కడంలా! సభలకి పోవడానికే ఎక్కడలేని కాలం మింగేస్తోంది. వారి తప్పేమీ లేదు. పనంతా నమ్మిన గుమాస్తాలపైనే వదిలేశారు. జిల్లాబోర్డు ఎన్నికల్లో పాల్గొని చేతిలోంచి కాస్త వదిలించుకొన్నా, కడకు విజయం పొందారు. ఓపూట భోజనం మానేయడమనే ప్రముఖ నాయకుల ప్రవచనాన్ని వారెన్నోసార్లు ప్రజలకి సభల ద్వారా తెలియచేశారు. దాని ప్రాముఖ్యాన్ని

విశదీకరించారు. ఆయన మాటలకి ఎక్కువ విలువ వుంచారుగాబోలు - ఎంతోమంది ఒక్కపూట కాదుకదా వారానికి నాలుగైదు రోజులుకూడా భోజనం మానేస్తున్నారు (పస్తున్నారంటే పాపం!) చెప్పేదేగాని ఆయన చేయడా అంటే సర్దారుగారు ప్రతి శనివారం ఒక్కపొద్దుంటారు. ఇంకేం కావాలి? ఆదర్శంగా ఉండిపోయి మరీ లోకోపకారం చెయ్యడం అంటే గోవిందదాసు గారికి మిక్కిలి ఇష్టం. కావలసిన వాళ్ళకి సిఫార్సు పత్రాలివ్వడమే కాకుండా ఉద్యోగమిప్పించి తీరుతారు. కరుణామయులంటే ఆయన్నే పేర్కొంటారు సహాయం పొందిన వాళ్ళు-అదీ ఎంతమంది అంటేనా-సాధారణంగా బ్రతికేవాళ్ళకి ఆయనకి పరిచయం తక్కువే.

సాయంత్రానికి మండీనుండి సర్దారుగారు సభాస్థలికి చేరుకున్నారు. అప్పుడప్పుడే జనం చాలా పోగయింది. జిల్లా కాంగ్రెసు సంఘ సభ్యులూ, మిగతా అవూర్లో పలుకుబడిగల పెద్దమనుష్యులూ, వేదికపైనే తిష్ఠవేశారు. గోవిందదాసుగారు రాగానే వారికి స్వాగత మొసగబడింది. పూలమాలాలంకృతుడైన పిమ్మట సర్దారువారు లేచి కృతజ్ఞత వెలిబుచ్చారు. ఆ సభను ఏర్పాటుచేసిన కాంగ్రెసు సంఘ కార్యదర్శి దాసుగారిని గురించి సభాసదులకి పరిచయం చేశారు. చప్పట్లు చెవులు తూట్లుపడేలా మారుమ్రోగాయి. గలభా అణిగింది. దాసుగారు మొదలెట్టారు: "సోదర సోదరీమణులారా! స్వతంత్రభారత పౌరులారా! మనం నిజంగా అదృష్టవంతులం. మనదేశం ప్రజారాజ్యంగా మారింది. మనచేతుల్లోకి పాలన వచ్చింది. ఈ స్థానంలో నేనుండడంకూడా మీసమ్మతంమీదనే. మీరే ఎన్నుకున్నారు (చిరునవ్వు నవ్వారు-తృణీకారంగా!)

"మీకెంతయినా కృతజ్ఞుడను" (చప్పట్లు)-నిశ్శబ్దం...మళ్ళీ కొనసాగించారు: "సహృదయులారా! మనమంతా గుర్తించాల్సినవిషయాలెన్నో వున్నాయి. ఇకపై ఇతర దేశాలపై ఆధారపడకూడదు. మన నాయకులూ యిదే అన్నారు. ఈ యేడునుండి దిగుమతులు తగ్గించుకోవాలి. ఉన్నదాంట్లో సర్దుకోవాలి. కలిగినంతలో తోటి సోదరులకు సాయంచెయ్యాలి. ఐశ్వర్యం శాశ్వతంకాదు, కీర్తి! అది పరోపకారం వల్లనే వస్తుంది. (గొంతు బొంగురుపోయింది గాబోలు సోడా త్రాగారు!)...ఆ!...మీరంతా జాతీయ ధనసేకరణ పత్రాల్ని కొనాలి. ఆ విధంగా దేశానికేకాక మీకూ సేవచేసికొన్న వాళ్ళవుతారు."...ఇంకా ఓ అరగంట సేపు దీర్ఘోపన్యాసమిచ్చి కూర్చున్నారు. అమాయకులు ఆనందించారు. సర్దారువారి స్నేహితులు, ఆప్తులు, శ్రేయోభిలాషులు మెచ్చుకున్నారు...ఐనా ఓ కొసలో ఎక్కడో ఉన్న తెల్లారిటి అస్థిపంజరం వెకిలినవ్వు నవ్వుతూనే సాగిపోయింది. ఏం గ్రహింపగల్గిందో ?

* * *

సర్దారుగారు గృహోన్ముఖులయ్యేప్పటికి రాత్రి ఎనిమిదయింది. స్నానంచేసి భోజనం ముగించారు అరగంటలో. వీధిలో ఏదో అలికిడి అవగా, నౌకర్లు ఇంటికెళ్ళారు కాబట్టి, తనే వెళ్ళి తలుపు తెరచిచూచారు. ఓ బక్కడొక్క...ఎండిపోయిన ఎముకల గూడు అగుపడింది. దాని పెదిమలు కదిలాయి. సత్తువలేదు గామోసు హీనస్వరంతోనే పలికింది. పిడికెడు మెతుకులు పెట్టమని. తలుపు దభాలున వేసి "భూమికి భారం యీ నిర్భాగ్యులు" అంటూ లోపలికెళ్ళారు గోవిందదాసుగారు. వీధిలో నిర్మానుష్యంగా వుంది. కుక్కలు మాత్రం అక్కడక్కడ వున్నాయి. లోకం గుడ్డిది. దాసుగారి తెరవెనక నాటకం అందుకనే చూడ్లేకపోయింది. వారి కల్లిబొల్లి మాటల్ని నమ్మి విశ్వసించి గౌరవించింది. చెవిటిది కూడా నేమో ఇప్పటి ఆయనమాటలూ వినపళ్ళా దానికి!...ఆ అస్థిపంజరం వెనక్కి మరలేంతలో పుల్లాకులు సర్దారు ఇంటిలోనుండి సైడు కాలవ దగ్గర పడ్డాయి. అదృష్టవశాత్తూ లోపలపళ్ళా. అస్థిపంజరం ఆశాపూరిత నేత్రాలతో (అక్కడే కొంచెం కాంతి ఉండేది) మెల్లగా పుల్లాకుల సమీపించింది. ఓపుల్లాకులోనూ పట్టెడు మెతుకు లగుపడలా. బహుశా సర్దారువారు కరవు కాలంలో పారేయడం దేశానికి ద్రోహం చేయడమని అనుకొని వుంటారు. విసుగుచెంది నిస్పృహతో అస్థిపంజరం "మాట్లాడే వాళ్లంతే నేమో! స్వస్వరూపం బయటపెట్టరు. మోస

గాత్రంలో "గౌరవిదాం" అనుకుంటే మాదంగా త్యస్య రెండు శీతకాలు దట్టెక్కి వచ్చాయు: ఆశ్చర్యం! కాదేకి, ఆక్రితంకాలకే తేజాలేదు. అదృష్టవంతులున్నారు. ఆక్లిదంతర తర్వ రెండు కొండలు మోస్తున్నారు. ఇంకేముంది అక్కడ కాపురంటేనే ! ...... అన్నదే ...... వీడాపు గాలికేదన్నది ఉంటే గంటలకే !... తేనె బరువు దిగింది. గాఢతన్న శీతకాలు కొండముల్లూ నల్లి ప్రతాపంలేదే! అందుకా ఒకటే అంతేనాని— గాడ్గేలం తో కమండలానికి చెప్పింది. కొండనది దిక్కునదుం తోంబాయకే గర్వంతో ప్రత్యాలు నమాధింది సాంగుంపేవు వాటి నాంది నిరుత్స్య హంలో అది చెప్పింది.... అందుకేనా— గాలం ప్రతికిత్తు తొల్లుపించిదే ?

నిత్రమన్నకి తొమ్మిదుపక్షికి శ్రీరీరే అజస్త సంవత్సరం అక్కడే నడిపోయింది. అంతా నిశీథి. అర్ధరాత్రి గావచ్చేటప్పటికి నిద్రలో దేవ్య అనుభూతించింది. దీపాలతో అందరూ— వచ్చి గెత్తు గావి వచ్చారు. ఖర్జూరపుకాడ మనసిని అంతా తెలిసినాన్నారు— ఓ లాటి ఎక్కడనుం ఆ ఆస్తి సంవత్సరంక్కై! ఈ దయాంగన వచ్చి తేజ ఆశాపాదికి గోవిందరాజుగారు తాను భూమిసారి దగ్గర వంశప్పుడాలం తీసుకొనాను. వాడిన్నీ గుడ్డ వచ్చారు రాత్రి మాన్సికి వచ్చిందని!...ఆహా! చేసి భక్తుల్లోకే గాతే! అమృతంతో నాదుండలప్లే ధర్మం ఓ పాశ్చాత్య నిలబెట్టింది" అన్నారు ప్రజలు. ఖర్జూరు గోవిందరాజుగారిని ఇంకా ఎన్ని దిక్కుల్లోని అక్షరలేఖ్య, మనోజ్ఞ శిల్పాల్ని రాలు చేయంచాలో వాటినే గారి కీర్తినిస్తూ ఉంటాయి.



"గుణసుందరి కథ"లో అగ్నిహోత్రి (శ్రీరంజని (జూనియర్)).